

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





# పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం!

- -రెండు చుక్కల వ్యాక్సిన్ తో పోలియో నివారణ
- -లక్షా 17 వేల 500 పోలియో డోసులు సిద్ధం
- -పోలియో కేంద్రాల ద్వారా వంద శాతం లక్ష్యం సాధించాలి
- -జిల్లా ఆసుపత్రిలో లాంఛనంగా ప్రారంభించిన కలెక్టర్
- -ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి
- -జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**నాగర్ కర్నూల్ : జూన్ 28 (ప్రజా జ్యోతి)** నాగర్‌కర్నూల్ జిల్లాలో పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని,ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పిలుపునిచ్చారు.ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. కృష్ణతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లపై జిల్లా వైద్యశాఖ అధికారులతో

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

నారాయణపేట జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక



## చీటింగ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- -జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్
- -తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మొద్దు.
- -తెలియని వ్యక్తులకు డబ్బులు, వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దు.
- -మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి



## సేవా సంకల్ప కేంద్రాలుగా బీజేపీ జిల్లా కార్యాలయాలు

- 'దేశం మొదట.. పార్టీ తర్వాత.. స్వయం చివర' సిద్ధాంతంతో ముందుకు సాగుతున్న బీజేపీ
- వర్చువల్‌గా జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించిన జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్



గిరిజనుల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి

## చిరస్మరణీయం



: ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి
- ప్రతి తండాకు లింక్ రోడ్లు - బాలానగర్‌కు యంగ్ ఇండియా స్కూల్, నవోదయ విద్యాలయం
- ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే.. మిడ్జిల్ సభను విజయవంతం చేయాలని పిలుపు

## పోలియో రహిత సమాజ

# నిర్మాణమే లక్ష్యం!


ఆరాతీసి జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన పోలియో బూత్‌లు,వ్యాక్సిన్ నిల్వలు,వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు,ఏఎన్ఎంలు,అంగన్‌వాడీ కార్యకర్తల సేవలు,రవాణా సౌకర్యాలు,ప్రచార కార్యక్రమాలు తదితర అంశాలపై అధికారులనడిగి వివరాలను తెలుసుకుని ప్రతి పోలియో కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పోలియో శాశ్వత వైకల్యానికి దారితీసే అత్యంత ప్రమాదకర వ్యాధి అయినప్పటికీ,రెండు చుక్కల వ్యాక్సిన్‌తో పోలియోను నివారించవచ్చున్నారు.జిల్లాలోని ప్రతి తల్లిదండ్రులు ఐదేళ్లలోపు పిల్లలను సమీపంలోని పోలియో కేంద్రానికి తీసుకువచ్చి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని,ఒక్క చిన్నారికూడా మిగులకుండా తప్పకుండా పోలియో చుక్కలు వేసేందుకు వైద్య సిబ్బందిశ్రద్ధతో పనిచేయాలని సూచించారు.మొదటిరోజుపోలియో కేంద్రాలకు రాని చిన్నారులను గుర్తించి తదుపరి రోజుఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయాలని కలెక్టర్ తెలిపారు.ముఖ్యంగా నల్లమల్ల ప్రాంతంలోని గిరిజన తండాలు,వలస కూలీలు,



మారుమూల గ్రామాలు,నిర్మాణ కార్మికుల పిల్లలు, బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో ఉన్న చిన్నారులకు కూడా పోలియోచుక్కలు అందేవిధంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని,ప్రజాప్రతినిధులు,ఆశ కార్యకర్తలు,స్వచ్ఛంద సంస్థలు,గ్రామ సిబ్బంది,అంగన్‌వాడీ సిబ్బంది,వైద్యఆరోగ్య శాఖ సిబ్బందిసమన్వయంతో పనిచేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని,పోలియో రహిత భారతదేశాన్ని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగాసహకరించాలని కలెక్టర్ కోరారు.అనంతరం జిల్లా

వైద్యాధికారి కృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఐదు సంవత్సరాలలోపు 1,00,624 మంది చిన్నారుల్ని గుర్తించామని వీరందరి కోసం 1,17,500 డోసుల పోలియో వ్యాక్సిన్ సిద్ధంగా ఉన్నాయని,జిల్లాలో 631 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసామనివీటిలో గ్రామీణ,పట్టణ పోలియో బూత్‌లతో పాటు బస్టాండ్లు,రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక ట్రాన్సిట్ బూత్‌లను ఏర్పాటు చేశామని,నాగర్ కర్నూల్ జిల్లాలో మొత్తం 20 మండలాలు, 28 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పోలియో కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తూ,మొదటి రోజు మిగిలిన చిన్నారులను రెండు రోజుల పాటు ప్రతి ఇంటికి వెళ్లి పోలియో చుక్కలు వేసి 100 శాతం లక్ష్యాన్ని సాధిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు,ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్,వైద్యులు,ప్రజా ప్రతినిధులు, ఆశా కార్యకర్తలు,ఏఎన్ఎంలు,అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం



నారాయణపేట ప్రతినిధి జూన్ 28 (ప్రజా జ్యోతి)
ఐదేళ్ళలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయాలన్నారు. ా నుంచి 5 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎంతమంది చిన్నారులు ఉన్నారు? ఎన్ని కేంద్రాలను ఏర్పాటు చేశారని, అవసరమైన డోసుల వాక్సిన్ అందుబాటులో ఉందా అని ప్రోగ్రామ్ అధికారిని ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పుర చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, కౌన్సిలర్లు ప్రభాకర్, రాజేష్ ఘట్, ఆర్ఎంవో డాక్టర్ బాలాజీ, ఏఎన్ ఎం సువిశేషమ్మ, అంగన్ వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చీటింగ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నారాయణపేట ప్రతినిధి జూన్ 28)ప్రజా జ్యోతి)**

ప్రస్తుత సమాజంలో వివిధ రూపాల్లో జరుగుతున్న చీటింగ్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు ఉద్యోగాలు, పెట్టుబడులు, రుణాలు, బంగారం, స్థలాలు, ఆన్‌లైన్ వ్యాపారాలు, లక్కీ డ్రాలు, విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు.ముఖ్యంగా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు, సులభంగా లోన్, తక్షణ ఉద్యోగం, లాటరీ గెలుపు వంటి ఆశాజనక మాటలతో ప్రజలను నమ్మబలికి డబ్బులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి ప్రకటనలు, సోషల్ మీడియా పోస్టులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌లను నమ్మి ఎవరూ మోసపోవద్దని హెచ్చరించారు.ఇటీవల కొందరు ఫేక్ డాక్యుమెంట్లు, నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలు చూపించి స్థలాలు, ఇళ్లు అమ్ముతున్నట్లు నటిస్తూ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఆస్తుల కొనుగోలు సమయంలో సంబంధిత పత్రాలను పూర్తిగా పరిశీలించి, అధికారిక ధృవీకరణ తీసుకున్న తర్వాతే లావాదేవీలు చేయాలని సూచించారు.

అలాగే సోషల్ మీడియా ద్వారా పరిచయాలు పెంచుకుని డబ్బులు అడగడం, ఫేక్ అకౌంట్లతో మోసాలు చేయడం, క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయమని చెప్పి బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు దోచుకోవడం వంటి ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. అపరిచితులపై నమ్మకం ఉంచి ఆర్థిక లావాదేవీలు చేయవద్దని సూచించారు.విద్యార్థులు, యువత ఉద్యోగాల కోసం ప్రయత్నించే సమయంలో ప్రభుత్వ గుర్తింపు ఉన్న సంస్థలను మాత్రమే సంప్రదించాలని, ముందస్తుగా డబ్బులు అడిగే సంస్థల పట్ల జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. మహిళలు బంగారం, చిట్‌ఫండ్లు, ఆన్‌లైన్ షాపింగ్ వంటి విషయాల్లో ప్రత్యేక అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు.

ప్రజలు ఎవరైనా మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. చీటింగ్ కేసులపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని, మోసగాళ్లను చట్టపరంగా శిక్షిస్తామని తెలిపారు.ప్రజల అప్రమత్తతే మోసాలకు అడ్డుకట్ట వేయగలదు. అనుమానం వచ్చిన వెంటనే పోలీసులను సంప్రదించాలి అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# సేవా సంకల్ప కేంద్రాలుగా బీజేపీ జిల్లా కార్యాలయాలు

వనపర్తి, జూన్ 28 (ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ తెలంగాణలో నిర్మించిన 9 నూతన జిల్లా కార్యాలయాలను ఆదివారం పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా బీజేపీ నూతన కార్యాలయాన్ని కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కార్యాలయాలు కేవలం పరిపాలనా కేంద్రాలు మాత్రమే కాకుండా సేవా సంకల్ప కేంద్రాలు, కార్యకర్తలకు శిక్షణా వేదికలు, ప్రజాసేవకు మార్గదర్శక కేంద్రాలుగా నిలుస్తాయని తెలిపారు. “దేశం మొదట.. పార్టీ తర్వాత.. స్వయం చివర” అనే సిద్ధాంతంతో పనిచేసే కార్యకర్తలకు ఇవి మరింత స్ఫూర్తినిస్తాయని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. తెలంగాణకు బీజేపీ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందని, 1984 లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ దేశవ్యాప్తంగా గెలిచిన రెండు స్థానాల్లో ఒకటి తెలంగాణదేనని గుర్తు చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తలు సేవా దృక్పథంతో ప్రజల మధ్య పనిచేస్తూ పార్టీని బలోపేతం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కర్ణం పర్ణిత, రాష్ట్ర నాయకులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి, సుబ్బిరెడ్డి రెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెంటంపల్లి పురుషోత్తం, కేతూరి బుడ్డన్న, అనుజ్ఞా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గిరిజనుల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి

# చిరస్మరణీయం

బాల నగర్, జూన్ 28 (ప్రజా జ్యోతి ): గిరిజనుల సామాజిక, ఆర్థిక, విద్యా అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. గిరిజనులకు రాజ్యాంగబద్ధమైన ఎస్టీ రిజర్వేషన్లు అమలులోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా టీపీసీసీ ఆదివాసీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న “ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్ర” ఆదివారం బాలానగర్ మండలం మేడిగడ్డ తండాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు జనంపల్లి అనిరుధ్ రెడ్డి, రామచంద్ర నాయక్, బిల్యా నాయక్, తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, గిరిజనులకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించి సామాజిక న్యాయానికి బాటలు వేసిన మహానేత ఇందిరాగాంధీ సేవలను స్మరించుకుంటూ ఈ బస్సు యాత్రను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆమె తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాల ఫలితంగానే నేడు గిరిజనులు విద్య, ఉద్యోగాలు, రాజకీయాలు సహా అనేక రంగాల్లో పురోగతి సాధిస్తున్నారని పేర్కొన్నారు.

మేడిగడ్డ తండాతో తమ కుటుంబానికి దశాబ్దాల అనుబంధం ఉందని, స్థానిక ప్రజలతో ఉన్న ఆత్మీయ బంధం ఎంతో ప్రత్యేకమని అన్నారు. గిరిజన సమాజంపై తనకు ప్రత్యేకమైన అభిమానముందని, వారి సమస్యలను శాసనసభలో నిరంతరం ప్రస్తావిస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నానని చెప్పారు. ఇటీవల అసెంబ్లీలో గిరిజనుల జీవన విధానానికి ప్రతీకగా నిలిచిన ఇప్పపువ్వు అంశాన్ని ప్రస్తావించి రాష్ట్రవ్యాప్తంగా చర్చకు తీసుకువచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. బాలానగర్ మండలంలోని ప్రతి తండాకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు అన్ని తండాలను లింక్ రోడ్లతో అనుసంధానం చేసి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ బాలానగర్ మండలానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌తో పాటు నవోదయ విద్యాలయం మంజూరుకు కృషి చేసి సాధించామని వెల్లడించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానానికి 20 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా వచ్చే నెలలో మిడ్జిల్ మండల కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి హాజరవుతున్నారని తెలిపారు. ఆ సభను విజయవంతం చేసేందుకు బాలానగర్ మండల ప్రజలు, గిరిజన సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గిరిజన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, గిరిజన సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన చిన్నారులే దేశ భవిష్యత్తు

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం:మంజుల ధర్మ

**వడ్డేపల్లి జూన్ 28(ప్రజా జ్యోతి):**
వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్‌లో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా జరిగింది.కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ మంజుల ధర్మ,కౌన్సిలర్ విజయభాస్కర్, అంగన్‌వాడీ టీచర్లు,ఆరోగ్య శాఖ సిబ్బందితో కలిసి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మంజుల ధర్మ మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ఎంతో అవసరమని అన్నారు.ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను సమీపంలోని పోలియో బూత్‌కు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు.చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ ప్రతి కుటుంబం,ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్న ఆమె,ఆరోగ్యవంతమైన భావితరాల నిర్మాణం కోసం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాగరాజు,అంగన్‌వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,ఆరోగ్య శాఖ సిబ్బంది,ప్రజాప్రతినిధులు,తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తుకు పునాది

### -ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి
### -ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్ : జూన్ 28 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని హౌజింగ్ బోర్డు మరియు స్థానిక బస్టాండ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి పాల్గొని చిన్నారులకుపోలియో చుక్కలు వేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య పరిరక్షణ అందరి బాధ్యతని పోలియో నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి,ప్రభుత్వం చేపడుతున్నకార్యక్రమాలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని,తల్లిదండ్రులు తమ చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తుకు పునాది అని,ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆరోగ్య కార్యక్రమాలు విజయవంతం కావడానికి వైద్య సిబ్బంది,అధికారులు చేస్తున్న సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్,వైస్ చైర్మన్ బాదం రమేష్,కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్‌జక్కా రాజు,కౌన్సిలర్ నిజామొద్దీన్.పడిగె శంకర్, కాంగ్రెస్ నాయకులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు వెంటనే భద్రత పునరుద్ధరించాలి

**వడ్డేపల్లి జూన్ 28(ప్రజా జ్యోతి):**
మాజీ ఐపీఎస్ అధికారి,బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు భద్రతను వెంటనే పునరుద్ధరించాలని సామాజిక కార్యకర్త పచ్చర్ల రాజు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజల తరఫున ప్రశ్నించే నాయకులకు తగిన రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.గత ప్రభుత్వాలు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు ఉన్న భద్రతా అవసరాలను పరిగణనలోకి తీసుకుని రక్షణ కల్పించాయని, ప్రస్తుతం ఆ భద్రతను ఉపసంహరించుకోవడం ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు.డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేసిన వ్యక్తి అని, ఆయన భద్రత విషయంలో ప్రభుత్వం పునరాలోచించి వెంటనే భద్రతను పునరుద్ధరించాలని కోరారు.అలాగే, అలంపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు,నాయకులు ఈ అంశంపై స్పందించాలని పచ్చర్ల రాజు విజ్ఞప్తి చేశారు. దళిత నాయకులకు ఎక్కడ అన్యాయం జరిగినా పార్టీలకు అతీతంగా అందరూ ఐక్యంగా స్పందించాలని పిలుపునిచ్చారు.దళిత నాయకత్వానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వంలో దళితులకు సముచిత స్థానం కల్పించాలని ఆయన కోరారు. డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు వెంటనే భద్రత పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేశారు.



## పేకాట స్థావరంపై శాంతినగర్ పోలీసుల దాడి

వడ్డేపల్లి జూన్ 28(ప్రజా జ్యోతి):కోయిల్దిన్నె రోడ్డులో బహిరంగంగా పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు శాంతినగర్ పోలీసులు ఆదివారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో ఆకస్మికంగా దాడి నిర్వహించారు.పోలీసులు తనిఖీ చేయగా, అక్కడ 16 మంది వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి 52 పేక ముక్కలు, రూ.9,500 నగదు,12 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన 16 మంది జూదరులపై తెలంగాణ జూద నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు శాంతినగర్ ఎస్సై నాగ శేఖర్ రెడ్డి తెలిపారు.ప్రజలు ఎలాంటి జూద కార్యకలాపాలకు పాల్పడవద్దని, చట్టవ్యతిరేకంగా జూదం నిర్వహించినా లేదా పాల్గొన్నా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.అక్రమ జూద కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే డయల్-100కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

## నాగర్ కర్నూల్ తాలూకా మున్నూరు కాపు కమిటీలు ఏకగ్రీవం





**నాగర్ కర్నూల్ : జూన్ 28 (ప్రజా జ్యోతి)**
జిల్లా కేంద్రంలోని మున్నూరుకాపు ఫంక్షన్ హాల్లో ఆదివారం మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర ఆధ్వర్యంలో మాజీ తాలూకా అధ్యక్షుడు తీగల సుభాష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో 2026-2028 సంవత్సరానికి తాలూకా,పట్టణ మరియు తాలూకా యూత్ వింగ్ సంబంధించిన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తాలూకా మున్నూరుకాపు అధ్యక్షుడిగా కానాపురం సత్యం, ప్రధాన కార్యదర్శిగా రాగిశెట్టి పాండు,కోశాధికారిగా గాజుల సురేష్ లు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.
అదేవిదంగా పట్టణ అధ్యక్షుడిగా పాలమూరు సతీష్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా కానాపురం ముఖేష్,కోశాధికారిగా తోటశివ,తాలూకా యూత్ అధ్యక్షుడిగా తీగల రంజిత్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా జంగిటి రాంప్రకాష్,కార్యదర్శిగా తీగల లక్ష్మీనారాయణలలు ఎన్నుకున్నారు.ఈ సందర్బంగా మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో ఐదుమంది మున్సిపల్ కౌన్సిలర్లుగా మున్నూరు కులస్తులు గెలుపొందడం ఐక్యతకు నిదర్శనమని గత మూడు సంవత్సరాలుగా రాములవారి కళ్యాణం సందర్భంగా తాలూకా మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న అన్న ప్రసాదా వితరణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగిస్తున్నారని తాలూకా కమిటీని అభినందించారు.పేద మున్నూరుకాపు ల వివాహాలకు పూస్తే,మెట్టెలు ఇచ్చే కార్యక్రమాన్ని కొనసాగిస్తే మొదటి పెళ్లికి తానే పుస్తే,మెట్టలు ఇచ్చి సహకరిస్తానన్నారు.అనంతరం నూతనకార్యవర్గాన్ని మున్నూరుకాపు పెద్దలు మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర ప్రత్యేకంగా శాలువాలతోసన్మానించారు.కార్యక్రమంలో జిల్లా కేంద్రంలోని మున్నూరుకాపు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్

**చిన్నంబావి, జూన్ 28 (ప్రజా జ్యోతి)**
చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ, ఉపసర్పంచ్ నరేష్‌తో కలిసి ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జయమ్మ మాట్లాడుతూ, “నిండు జీవితానికి రెండు చుక్కలు” అనే నినాదంతో ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం ద్వారా భవిష్యత్తులో పోలియో బారిన పడకుండా రక్షణ లభిస్తుందని తెలిపారు. గ్రామంలోని ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా తమ చిన్నారులను పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, ఏఎన్ఎం జయమ్మ, ఆశ వర్కర్లు మాధవి, సుజాత,శోభారాణి, గ్రామస్తులు కే లక్ష్మయ్య ఎండి షాలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఊరి అభివృద్ధే లక్ష్యం కావాలి- రాజకీయాలు కాదు.

**అఖిలపక్షం అంటే ప్రజా సమస్యల కోసమే**
**వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదు.**
**గ్రామాభివృద్ధి కోసం కలిసికట్టుగా పోరాడండి ప్రజల ఆకాంక్ష ఇదే.**
**ప్రజా ప్రయోజనాలే ప్రధాన అజెండాగా అఖిలపక్షం ఉండాలి.**
**అఖిలపక్షం అంటే అభివృద్ధికి వేదిక కావాలి.వివాదాలకు కాదు.**
**బీజేవైఎం వనపర్తి జిల్లా కార్యదర్శి మహేష్ యాదవ్**

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు పత్రిక విలేకరి శశిధర్ గౌడ్ మధ్య జరుగుతున్న పంచాయతీలో అఖిలపక్షాన్ని సమావేశం ఏర్పాటు చేయడం ఏంటి..??ఊరు అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిందు ఉంటే బాగుంటది.గ్రామపంచాయతీ కార్యదర్శి మండల కేంద్రంలో 26 మే 2026 నాడు ఎయిర్టెల్ నెట్వర్క్ టవర్ కోసం పునాదులు తీసినటువంటి మట్టిని తరలించడానికి గ్రామపంచాయతీ ట్రాక్టర్లు ఏర్పాటుచేసి వచ్చిన కిరాయి 4000 రూపాయలను గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డిని ఆ విలేఖరి వివరణ కోరారు.వివరణ ఇచ్చే సమయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు స్థానిక విలేఖరి మధ్య జరిగిన సంభాషణ ఏంటో వాళ్ళ ఇద్దరికీ మాత్రమే తెలుసు..!! గ్రామపంచాయతీ కార్యదర్శి ఆ విలేకరిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయించడం జరిగింది.ఆ విలేఖరి శశిధర్ గౌడు నా మీద కేసు అయ్యిందని తను ఒక న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగింది.ఈ 4వేలకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, గ్రామపంచాయతీ కార్యదర్శి మేము సపోర్టు ఉంటున్నామని చెప్పడం ఎంతవరకు సమంజసంగా ఉంది.వీపనగండ్ల మండల కేంద్రంలో ఇప్పటికీ తహసిల్దార్ కార్యాలయం, ప్రభుత్వ కార్యాలయలు లేవు..ఇలాంటి దాని కోసం అఖిలపక్షం ఏర్పాటు చేయండి. వీపనగండ్ల కు వచ్చిన గురుకుల పాఠశాల కొత్తకోటలో ఉంది.ఆ పాఠశాలను మన గ్రామంలోకి తీసుకురావడానికి ప్రయత్నం చేయండి. అదే కాకుండా మన ఊరికి ఇప్పటికీ "సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫీస్"కోర్ట్,మహిళ సమాఖ్య భవనం,గ్రామ పంచాయతీ భవనల కోసం ఇలాంటి కార్యాలయాలు మా మండల కేంద్రానికి ఏర్పాటు చేయండి అని వాటికోసం అఖిలపక్షం ఏర్పాటు చేయండి. మండల కేంద్రం పరిధిలోని చుట్టుపక్కల గ్రామాలకు బిటి రోడ్లు కోసం పోరాటాలు చేయండి.ఇలాంటి పైన అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, ఊరు అభివృద్ధి కోసం పాటుపడాలని కాంగ్రెస్, బీఆర్ఎస్,సిపిఎం,ప్రజాసంఘాల నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి సమస్యలపై అఖిలపక్షం ఏర్పాటు చేసుకొని పోరాటం చేస్తే దానికి అర్థం ఉంటదాని నా యొక్క అభిప్రాయం.వీపనగండ్ల మండల కేంద్రంలో బీసీ హాస్టల్ పరిస్థితి దుర్మార్గంగా ఉంది. వీపనగండ్లలో ప్రభుత్వ పాఠశాలలోని నిరుపేద విద్యార్థులకు మెరుగైన చదువు అందేలా ప్రయత్నం చేయండి. అఖిలపక్ష అన్ని చెప్పి సపోర్ట్ చేసిన పార్టీలన్నీ విమర్శించడం లేదు ఊరు అభివృద్ధి పార్టీలు పక్కనపెట్టి ఐక్యతకండి. దానికొక అర్థం అఖిలపక్షం అంటే..!! గ్రామ అభివృద్ధి కోసం నేను బాధతో అడుగుతున్నాను.కాంగ్రెస్ ప్రభుత్వం జూపల్లి కృష్ణారావు సారథ్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి.కానీ గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు రాలేదు. వీటికోసం అఖిలపక్షం ఏర్పాటు చేయాలని నా యొక్క మనవి బీజేవైఎం వనపర్తి జిల్లా కార్యదర్శి మహేష్ యాదవ్ యొక్క అభిప్రాయం.



## విచారణ వలలో ఎం ఈ ఓ లక్ష్మణ్ సింగ్..!

**- పత్రికల కథనాలతో కదిలిన ఉన్నతాధికారులు...**
**-ఇక సమాధానం చెప్పాల్సిందేనా..!! తప్పదా..?**

**మహబూబ్‌నగర్, జూన్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో):**

మహబూబ్‌నగర్ మండల విద్యాశాఖాధికారి ఆంగోత్ లక్ష్మణ్ సింగ్‌పై వస్తున్న ఆరోపణలు ఇప్పుడు జిల్లాను దాటి రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టిని ఆకర్షించినట్లు తెలుస్తోంది. ఇంతకాలం స్థానిక స్థాయిలో వినిపించిన అక్రమాల ఆరోపణలు, లోపాయికారీ పోస్టింగులపై వచ్చిన విమర్శలు ఇప్పుడు అధికారిక విచారణ దశకు చేరుకోవడం విద్యాశాఖలో చర్చనీయాంశంగా మారింది.గతంలో ఓ దినపత్రికలో ప్రచురితమైన "విద్యాశాఖలో అవినీతి" కథనాన్ని ఆధారంగా తీసుకున్న హైదరాబాద్ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు (అర్ జే డి) అర్సి.నం.ఎస్పిల్/ఏ 5/2026, తేదీ 23-05-2026 ఉత్తర్వుల ద్వారా మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ)కి క్షుణ్ణమైన విచారణ నిర్వహించి, సమగ్ర నివేదికను అత్యవసరంగా సమర్పించాలని ఆదేశించడం గమనార్హం. వార్త పత్రికలలో అతని చేతి వాటం వార్తలు రాస్తే "రిమైండర్" లు పంపే ఆంగోత్ అయ్యగారి వ్యవహార శైలి, పనితీరు "అన్నీ సవ్యంగానే ఉన్నాయి" అనే మాటలు అక్కడక్కడ వినిపించినా... ఉన్నతాధికారులు మాత్రం "విచారణ జరిపి నివేదిక ఇవ్వండి" అని అధికారికంగా ఆదేశించడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోందని విద్యాశాఖ వర్గాలు చర్చించుకుంటున్నాయి.
లోపాయికారీ పోస్టింగులు, నిబంధనలకు విరుద్ధంగా జరిగిన డెప్యుటేషన్లు, పరిపాలనా లోపాల వెనుక అసలు వాస్తవాలు ఏమిటన్నది ఇప్పుడు విచారణలో తేలాల్సి ఉంది. ఈ వ్యవహారంలో బాధ్యులు ఎవరైనా ఉంటే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది.ఇప్పటివరకు "ఎవరూ ప్రశ్నించరు" అన్న ధీమాతో వ్యవహరించిన అధికారులకు, ఇప్పుడు ఉన్నతాధికారుల విచారణ ఉత్తర్వులు గట్టి హెచ్చరికగా మారాయని ఉద్యోగ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.విచారణ నివేదికలో ఏ అంశాలు వెలుగులోకి వస్తాయో, బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అన్నదానిపై జిల్లా విద్యాశాఖలో ఆసక్తికర చర్చ సాగుతోంది.



# నూతన బిజెపి జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం

**ముఖ్యఅతిథిగా హాజరైన... జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్**

**నాగర్ కర్నూల్ జూన్ 28 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నూతన బిజెపి కార్యాలయాన్ని జాతీయ అధ్యక్షుడు శ్రీ నితిన్ నవీన్ ముఖ్య అతిథిగా హాజరై, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర నాయకులైన మాజీ ఎంపీ పోతుగంటి రాములు, మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు గువ్వల బాలరాజ్, ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ తో కలిసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు వేమ నరేందర్ అధ్యక్షత వహించగా.. ముందుగా ఈ కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భారత్ ప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్, నాగర్ కర్నూలు జిల్లా ఇన్చార్జ్ రఘునందన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు, రాష్ట్ర నాయకుడు మండికారి బాలాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి



నాగేందర్ గౌడ్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేనయ్య, మహిళా నాయకురాలు బల్మూరి జానకి, వివిధ మోర్చాల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



## పోలియో చుక్కలు వేసిన వార్డు కౌన్సిలర్



**వనపర్తి, జూన్ 28 (ప్రజాజ్యోతి):**

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని 22వ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ ఏర్వ అరుణ, మెకానిక్ శ్రీను చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో పోలియో చుక్కలు వేయించినప్పటికీ ప్రతి పల్స్ పోలియో డ్రైవ్‌లో ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ప్రతి విడతలో చుక్కలు వేయించడం ద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగి, పోలియో వ్యాధి పూర్తిగా నివారించవచ్చన్నారు. తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ప్రజల హృదయాల్లో నిలిచిన గొప్ప నాయకుడు మాజీ ఎమ్మెల్యే గోపాల్ రెడ్డి

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



**కల్వకుర్తి, జూన్ 28 (ప్రజా జ్యోతి):**

ప్రజల హృదయాల్లో నిలిచిన గొప్ప నాయకుడు మాజీ ఎమ్మెల్యే దాప్య గోపాల్ రెడ్డి అని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన ప్రజా రాజకీయ ప్రస్థానం కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి చేసిన విశేష కృషిని స్మరించుకుంటూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, పుట్ట రాంరెడ్డి, డొక్కలింగం, కిషోర్, ఉన్నారు.

## పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్

**నాగర్ కర్నూల్ : జూన్ 28 (ప్రజా జ్యోతి)**





నాగర్ కర్నూల్ మండలం పెద్దాపూర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం సర్పంచ్ మణెమ్మ ఉప సర్పంచ్ బాబు రెడ్డితో కలిసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్బంగా సర్పంచ్ మణెమ్మ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి పిల్లల తల్లిదండ్రులు కచ్చితంగా ఐదు సంవత్సరాల పిల్లలందరికీ పల్స్ పోలియో వేయించాలని పోలియో చుక్కలు వేయించడం వల్ల భవిష్యత్తులో ఎలాంటి అనారోగ్యాలకు గురికారని కాబట్టి తల్లిదండ్రులందరూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో వేయించాలని సూచించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అర్హత కలిగిన ఓటరు నమోదు కావాలి

**కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి**





**కల్వకుర్తి, జూన్ 28 (ప్రజా జ్యోతి):**

కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామంలోని 129, 130 బూత్‌ల పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు పునాది వంటిదని, ప్రతి అర్హత కలిగిన వ్యక్తి ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకుని ఆ హక్కునుపరిరక్షించుకోవాలని అన్నారు.ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయడంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారమ్‌లను అందజేయడంతో పాటు వాటిని సక్రమంగా నింపడంలోసహకరించాలని, కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణలు, చిరునామా మార్పులు, అవసరమైన సహాయం అందించాలని కోరారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, నిరక్షరాస్యులు స్వయంగా ఫారమ్‌లు నింపలేని వారికి ప్రత్యేక సహకారం అందించి ఎవరూ ఈ ప్రక్రియకు దూరం కాకుండా చూడాలని సూచించారు.అలాగే బూత్ లెవల్ ఏజెంట్లు బూత్ లెవల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఓటరు జాబితాలోని లోపాలను గుర్తించి వాటిని సరిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన వ్యక్తి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం ప్రజాస్వామ్య పరిరక్షణలో ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఓటర్లకు ఎలాంటి సందేహాలు, సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుబాటులో ఉండాలని, ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని తన వివరాలను ధృవీకరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అధికార మదంతో నిరుద్యోగుల పొట్టకొడుతున్నారు

**మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



**కల్వకుర్తి జూన్ 28 (ప్రజా జ్యోతి):**

కల్వకుర్తి పట్టణంలోని ఎస్సీ కాంప్లెక్స్ దుకాణ సముదాయాల కేటాయింపులో జరిగిన అక్రమాలను నిరసిస్తూ నిరుద్యోగ దళిత యువత చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నాలుగవ రోజుకు చేరుకున్నాయి. దుకాణాలను అనర్హులకు కట్టబెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వారు ఈ ఆందోళనను ఉధృతం చేశారు. ఈ దీక్షా శిబిరానికి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు విజితా రెడ్డి తమ అనుచర గణంతో చేరుకుని ఆందోళనకారులకు సంఘీభావం ప్రకటించారు.జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం, అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పట్టణం నడిబొడ్డున నిరుద్యోగ దళిత యువకులు తమ న్యాయమైన హక్కుల కోసం నిరసనలు చేస్తుంటే, అధికారులు, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమన్నారు. ప్రభుత్వం ఎంత నిద్రావస్థలో ఉందో అర్థం చేసుకోవడానికి ఈ ఘటనే నిదర్శనమని విమర్శించారు.అర్హులైన దళిత నిరుద్యోగులకు దక్కాల్సిన షట్టర్లను, అధికార పార్టీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్ మబ్బు రామరాజు తన అనుచరులతో పాటు నిబంధనలకు విరుద్ధంగా తన పేరుపై షట్టర్ కేటాయించుకుని నిరుద్యోగుల పొట్టకొట్టారని ఆయన ఆరోపించారు. పరిపాలన అనుభవం లేని వారికి అధికారం కట్టబెడితే ఇలాగే అర్థులను విస్మరిస్తారని ఆయన మండిపడ్డారు. కౌన్సిలర్ అధికార మదంతో వ్యవహరించడాన్ని బీఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో పాటు రిలే దీక్షల్లో కూర్చున్న చెన్నయ్య, ఎడ్ల బాలరాజు, కమటం చిన్న, బాలరాజు, బి. శేఖర్, ఎన్. రాజు, వల్లభ శ్రీను, ఎన్. నాని, డి. మల్లేష్, దార మల్లేష్, ఎస్. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# బి ఎల్ ఓ.బి.ఎల్.ఏ. ఇంటింటికి ఓటర్ నమోనా అందజేత.



**కొల్లాపూర్ జూన్ 28 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల పరిధిలోని మల్లేశ్వరం గ్రామంలో 6వ,7వ, వార్డులలో 4వ రోజు ప్రతిష్టాత్మక ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో బి ఎల్ ఓ. బి ఎల్ ఏ. అధికారులతో కలిసి ఎస్.ఐ.ఆర్ నమూనా పత్రాన్ని ఓటర్లకు అందజేసిన ఆఫీసర్స్ బి ఎల్ ఓ.బి.ఎల్.ఏ. భవిష్యత్తులో ఓటును కచ్చితంగా భారత రాజ్యాంగం చట్టబద్ధంగా ఓటరు హక్కును వినియోగించుకోవాలి,ఎస్ ఐ ఆర్. ప్రక్రియలో ఓటరును అధికారులు అడిగిన పత్రాలు చూపించి మీ ఓటు హక్కును నిర్ధారించుకోవాలని ఎలక్షన్ కమిషనర్ అధికారి ఆదేశాలు. వారు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పలేకపోయినా, సరైన పత్రాలు చూపించలేకపోయినా మీ ఓటు ప్రమాదంలో పడుతుంది. అందుకే బి ఎల్ ఓ. మీ ఇంటికి వచ్చినప్పుడు ప్రశాంతంగా వారు అడిగిన వివరాలు అందచేయాలని ఎలక్షన్ కమిషనర్ ఆదేశాలు ఉన్నాయని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బి ఎల్ ఓ. కారంగి రామచంద్రమ్మ బీఎస్పీ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు 6వ, 7వ,4.వ. వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ కొండూరు గోవర్ధన్‌కు సన్మానం

**కల్వకుర్తి, జూన్ 28 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా కల్వకుర్తి మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ నియామకమయ్యారు.ఈ సందర్భంగా ఈరోజు హైదరాబాదులో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియమితులైన గోవర్ధన్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్,జిల్లా నాయకులు నాగులు నాయక్,మాజీ సర్పంచ్లు కృష్ణారెడ్డి,పవన్ కుమార్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుభాష్, తదితరులు ఉన్నారు..



# (ఎస్ వి ఎస్ )వైద్య బృందం వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం



**నారాయణపేట ప్రతినిధి జూన్ 28 ప్రజా జ్యోతి**

నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో ఆదివారం మహబూబ్నగర్ ఎస్వీఎస్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో కోటకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజలకు మెగా ఉచిత వైద్య శిబిరం శిబిరాన్ని గ్రామ సర్పంచ్ వెంకట్రాములు గౌడ్ గౌడ్. ప్రారంభించారు . ఎస్వీఎస్ డాక్టర్ల బృందం, సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ప్రజలకు ఉచిత వైద్యం చేయడం ప్రతి సంవత్సరం ప్రజలకు నిర్వహించడం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలున్న వారిని వారి హాస్పిటల్ కి తీసుకెళ్లి ఉచిత స్కానింగ్లు ఎక్స్రేలు టెస్టులు చేసి కావాల్సిన మందులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు, ప్రజలందరూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సందర్శించి తమ ఆరోగ్యాలను జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు.

# కోటకొండ లో పల్స్ పోలియో కార్యక్రమం పాల్గొన్న సర్పంచ్ వెంకట్రాములు గౌడ్



**నారాయణపేట ప్రతినిధి జూన్ 28 ప్రజా జ్యోతి**

నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు గ్రామ సర్పంచ్ వెంకట్రాములు గౌడ్ వార్డు మెంబర్లు మహేష్, రఫీ, పరశురాం పాల్గొని వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి పిల్లల తల్లిదండ్రులు కచ్చితంగా ఐదు సంవత్సరాల పిల్లలందరికీ పల్స్ పోలియో వేయించాలని, తల్లిదండ్రులకు గ్రామ ప్రజలకు సూచించారు, పల్స్ పోలియో పిల్లలకు వేయించడం వల్ల భవిష్యత్తులో ఎలాంటి అనారోగ్యాలకు గురికారని వారు అన్నారు, కాబట్టి పిల్లల తల్లిదండ్రులందరూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో వేయించాలని సూచించారు, కార్యక్రమంలో ఏఎన్ఎం అనురాధ అంగన్వాడీ టీచర్స్ బుగ్గమ్మ నిర్మల, అంజమ్మ వెంకట్ లక్ష్మి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ప్రతి గడపకు చేరండి.. ఓటరు జాబితా సవరణ పూర్తి చేయండి

**వనపర్తి, జూన్ 28 (ప్రజాజ్యోతి):**

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న "మన బూత్--మన బాధ్యత" కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని బీఆర్ఎస్ వనపర్తి మండల అధ్యక్షుడు కే మాణిక్యం పిలుపునిచ్చారు. ఆదివారం వనపర్తి మండలంలోని కిష్టగిరి, నాచహల్లి గ్రామాల్లో పార్టీ నాయకులతో కలిసి పర్యటించిన ఆయన, బూత్ ఏజెంట్లు, నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను సమర్థంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాల బీఎల్ఓలతో మాట్లాడి ప్రభుత్వం అమలు చేస్తున్న ఓటరు జాబితా సవరణ విధానాలను తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు యజ్ఞంలా భావించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మనాయక్, దేవర్ల నరసింహారెడ్డి, చిట్యాల రాము, సర్పంచ్ పద్మ వెంకటయ్య, అంజి, మహేష్, గుర్రం అంజి, జర్పటి శేఖర్, మనోహర్, ప్రతీష్ గౌడ్, శివ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పోలియో చుక్కలు చిన్నారుల జీవితానికి రక్షణ కవచం

## -వైద్యాధికారి ప్రియాంక



**నాగర్ కర్నూల్ : జూన్ 28 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో తల్లిదండ్రులందరూ తప్పనిసరిగా భాగస్వాములు కావాలని వైద్యాధి కారి ప్రియాంక,గ్రామ సర్పంచ్ బోనాసి రామకృష్ణ, ఉపసర్పంచ్ గోవింద శ్రీనివాసులు,మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.ఆదివారం పాలెం గ్రామంలోని రచ్చకట్ట వద్ద,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన పోలియోకేంద్రాల్లో ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఎం ప్రియాంక మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాలలోపు వయసు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పల్స్ పోలియో చుక్కలు చిన్నారుల జీవితాలకు రక్షణ కవచంలా నిలిచి,చిన్నారుల ఆరోగ్యవంతమైన జీవితానికి బంగారుభవిష్యత్తుకు తోడ్పడుతాయని అన్నారు. పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలను రెండు టీములుగా విభజిస్తూ ఒక్కచిన్నారి తప్పకుండా ఏర్పాట్లు చేయడం సినట్టు వైద్యాధికారి తెలిపారు.అదేవిధంగా బస్టాండ్ లో, ఇటుక బట్టీలు,కర్మాగారాలు,ప్రాజెక్టులలో పనిచేసే వారికి,సంచార జీవితం గడుపుతూ ఉండేవారికి ప్రత్యేకమైన మొబైల్ టీంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కూన గోవర్ధన్,ఏఎన్ఎంలు,మల్లికా సరస్వతి,జూనియర్ అసిస్టెంట్ చందు,ఆశా వర్కర్లు పార్వతి,వరలక్ష్మి, షమీం,దున్న విజయలిల,జయమ్మ,అంగన్వాడీ టీచర్లు సర్వ ప్రభావతి,పెంటమ రాజు శశికళపాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలే సమాజ ప్రగతికి బలమైన పునాదులు

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**
**ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తా**



**కల్వకుర్తి, జూన్ 28( ప్రజా జ్యోతి):**
ప్రభుత్వ పాఠశాలలే సమాజ ప్రగతికి బలమైన పునాదులని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం వెల్దండ మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల లో విద్యార్థుల తల్లిదండ్రుల యువతతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యా విధానం నైపుణ్యాభివృద్ధి ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలు యువత భవిష్యత్ కార్యాచరణ వ్యక్తిత్వం వికాసం వంటి అంశాలపై విద్యార్థులు యువత తల్లిదండ్రులతో సుంకిరెడ్డి ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రాముఖ్యతపై ప్రత్యేకంగా చర్చించి పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ నేడు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు సేవలందిస్తున్నారని డిజిటల్ విద్య ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫారంలో మధ్యాహ్న భోజనం మెరుగైన మౌలిక సదుపాయాల వంటి అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని వివరించారు. ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేయడంలో ప్రతి తల్లిదండ్రులు భాగ్యస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు ఐక్యత ఫౌండేషన్ అనునిత్యం కృషి చేస్తానని ప్రత్యేకంగా పాఠశాలకు ముగ్గురు విద్యా వాలంటీర్లను అందించడంతోపాటు పాఠశాలకు కావలసిన మౌలిక వసతులను అందించి అన్ని రకాల పాఠశాలను అభివృద్ధి చేస్తానన్నారు నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఈ స్థాయికి చేరుకున్నాను అన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివితే భవిష్యత్ ఉండదనేది పూర్తిగా అపోహ మాత్రమే ప్రభుత్వం బడిలో చదివిన విద్యార్థులు నేడే దేశంలో అత్యున్నత స్థానంలో సేవలందిస్తున్నారు ప్రభుత్వ బడిలో చదివిన నేను మీ ముందున్న ఉదాహరణ అని



అందుకే తల్లిదండ్రుల తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి ప్రభుత్వ పాఠశాల బలోపేతం అంటే గ్రామ భవిష్యత్తు బలోపేతం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు యువత తల్లిదండ్రులు తమ అభిప్రాయాలు సందేహాల సూచనలను వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజీవ్, వార్డు సభ్యులు పుష్పలత చంద్రశేఖర్, రమేష్, జంగయ్య,తిరుపతయ్య, సాయికుమార్, గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు మహిళలు యువతలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గోపాల్ రెడ్డి ఆశయాలను కొనసాగించాలి

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**కల్వకుర్తి, జూన్ 28 (ప్రజా జ్యోతి):**
మాజీ ఎమ్మెల్యే గోపాల్ రెడ్డి ఆశయాలను కొనసాగించాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని మండల ప్రజా పరిషత్ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి చేసిన విశేష కృషిని స్మరించుకుంటూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప నాయకుడు అని ఆయన కొనియాడారు. వారి ఆశయాలు విలువలు భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని వందేమాతరం ఫౌండేషన్ గోపాల్ రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన సైక్లింగ్ పోటీలకు రాఘవేందర్ రెడ్డి హాజరై యువత ఆరోగ్యవంతమైన జీవనశలిని అలవర్చుకోవడంతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని సూచించారు పోటీల్లో పాల్గొన్న యువతను అభినందిస్తూ పాల్గొన్న వారందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి ట్రస్టు సభ్యులు



గోలి ప్రభాకర్ రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు నర్సిరెడ్డి, శృతి ఆలయ కల్చర్ అకాడమీ చైర్మన్ దాస్, సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు ప్రముఖులు పాల్గొన్నారు.



# సాంకేతిక సమస్యలతో జారీ చేసిన శ్రీముఖాలను వెంటనే ఉపసంహరించుకోవాలి

## టి ఎ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. నాగరాజు



**మహబూబ్‌నగర్, జూన్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో):**
రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల హాజరు నమోదులో తలెత్తుతున్న సాంకేతిక లోపాల కారణంగా అనేక మంది ఉపాధ్యాయులకు అన్యాయంగా గైర్హాజరు (అబ్సెంట్) నమోదవుతుండడం ఆందోళన కలిగిస్తోందని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జి టి ఎ) జిల్లా ప్రధాన కార్యదర్శి కె. నాగరాజు ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు. విధులకు హాజరైన ఉపాధ్యాయులు, అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారం మంజూరైన సెలవులు వినియోగించిన ఉపాధ్యాయుల హాజరు కూడా సాంకేతిక సమస్యల కారణంగా "అబ్సెంట్"గా నమోదవుతోందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సంబంధిత ఉపాధ్యాయుల నుంచి వివరణ కోరే అవకాశం కూడా ఇవ్వకుండా నేరుగా శ్రీముఖాలు జారీ చేయడం పూర్తిగా అన్యాయమైన చర్య అని విమర్శించారు. సాంకేతిక లోపాల వల్ల తలెత్తిన సమస్యలకు ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం సరైన పరిపాలనా విధానం కాదని, ముందుగా హాజరు నమోదు వ్యవస్థలోని లోపాలను సరిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. అందువల్ల, సాంకేతిక కారణాల వల్ల గైర్హాజరుగా నమోదైన ఉపాధ్యాయులకు ఇప్పటికే జారీ చేసిన శ్రీముఖాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే హాజరు నమోదు వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ సాంకేతిక లోపాలు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టి, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలని కోరారు.ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలకు బదులుగా పారదర్శకమైన, సాంకేతిక లోపాలు లేని హాజరు నమోదు వ్యవస్థను అమలు చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం తరఫున జిల్లా ప్రధాన కార్యదర్శి కె. నాగరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# విజయవంతంగా ఉచిత పోలీస్ శిక్షణ ప్రవేశ పరీక్షలు

- **వనపర్తి కేంద్రంలో 242 మంది అభ్యర్థుల హాజరు**
- **నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలే లక్ష్యం**
- **పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్**

**వనపర్తి, జూన్ 28 (ప్రజాజ్యోతి):**
పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, శ్రీధర్స్ కాలేజ్ ఫర్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ నియామక శిక్షణ ప్రవేశ పరీక్షలు ఆదివారం విజయవంతంగా జరిగాయి. పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డీసీపీ పి. మధుకర్ స్వామి మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ పరీక్షలకు ఉమ్మడి పాలమూరు జిల్లాలో నాలుగు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వనపర్తి కేంద్రంలో నిర్వహించిన పరీక్షకు 242 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ప్రవేశ పరీక్షలో మెరిట్ సాధించిన అభ్యర్థులకు నాలుగు నెలల పాటు పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ నియామక పరీక్షలకు అవసరమైన రాత పరీక్ష, శారీరక దారుఢ్య శిక్షణ, వ్యక్తిత్వ వికాసం తదితర అంశాల్లో పూర్తిగా ఉచిత శిక్షణ అందించనున్నట్లు ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగ యువతకు నాణ్యమైన శిక్షణ అందించి పోలీస్ ఉద్యోగాలు సాధించేలా చేయడమే సంస్థ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్, సత్తార్, శివలింగం రమేష్, ఉప్పరి తిరుమలేష్, కంద్రెని వెంకటేష్, బి. రాము తదితరులు పాల్గొన్నారు.



# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జడ్చర్ల, జూన్ 28 (ప్రజా జ్యోతి ):**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.

"రెండు చుక్కలు.. జీవితాంతం రక్షణ" అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా విజయవంతం చేయాలని కోరారు. పోలియో చుక్కలు చిన్నారులకు జీవితాంతం రక్షణ కవచంలా నిలిచి, ఆరోగ్యవంతమైన జీవితం, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని అన్నారు. పోలియో రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని, ఆరోగ్యవంతమైన తెలంగాణ సాధనకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాలు, పట్టణాల్లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను



సద్వినియోగం చేసుకుని అర్హులైన ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థుల భవిష్యత్తులో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### -ప్రిన్సిపల్ మాధవి రెడ్డి సేవలు మరువలేనివి

### -ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : జూన్ 28 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విశిష్ట సేవలు అందించిన నాగం మాధవి రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన మహోత్సవంలో ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి,ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీమతి నాగం మాధవి శేఖర్ రెడ్డి అందించిన సేవలు అభినందనీయమని ఎంతో మంది విద్యార్థులకు




మార్గనిర్దేశం చేసి, విద్యాభివృద్ధికి చేసిన కృషి గుర్తుండిపోతుందని అన్నారు.ఉద్యోగ పదవీ విరమణ అనేది సేవలకు ముగింపు కాదని జీవితంలో కొత్త అధ్యాయానికి ఆరంభమని భవిష్యత్ జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్,వైస్ చైర్మన్ బాదం రమేష్,కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ జక్క రాజు,కౌన్సిలర్లు మహ్మద్ నిజాముద్దీన్, ఆసిఫా బేగం,ఎం.శ్రీనివాసులు,రాజేశ్వరి,ఆవంచ మాధవి,పి.చంద్రకళ,పడిగె శంకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రెండు చుక్కలతో పోలియోకు చెక్...

### మహబూబ్‌నగర్‌లో ప్రారంభమైన పల్స్ పోలియో కార్యక్రమం

**మహబూబ్‌నగర్, జూన్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**

పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ప్రభుత్వ బస్టాండ్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని నగర పాలక సంస్థ మేయర్ గుమ్మల మమత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు ప్రారంభించి ఐదు సంవత్సరాల లోపు వయస్సు కలిగిన చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రతి చిన్నారి ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం తల్లిదండ్రులందరూ తప్పనిసరిగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. "రెండు చుక్కల జీవం -- పిల్లల జీవితానికి శ్రీరామరక్ష" అనే సందేశాన్ని ప్రతి కుటుంబం ఆచరణలో పెట్టాలని సూచించారు. ఐదు సంవత్సరాల లోపు ఒక్క చిన్నారిని కూడా మిస్ కాకుండా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత భారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మేయర్ కోరారు.



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## పీవీ నరసింహారావు సేవలు చిరస్మరణీయం

### -ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ : జూన్ 28 (ప్రజా జ్యోతి)మాజీ ప్రధానమంత్రి,భారతరత్న స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకొని ఆదివారం పి.వి నరసింహారావు కాంస్య విగ్రహానికిఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పీ.వీ నరసింహారావుదేశానికి అందించిన సేవలు,సంస్కరణలు నేటికీ చిరస్మరణీయమని దేశాభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని పి.వి.నరసింహారావు అందరు ఆదర్శనంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్,వైస్ చైర్మన్ బాదం రమేష్,కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు జక్క రాజు,కౌన్సిలర్లు అవంచ మాధవి రాజు, మొహ్మద్ నిజాముద్దీన్,పడిగే శంకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 12ఏళ్ల మోడీ పాలన సుభిక్షపాలన



**నారాయణపేట ప్రతినిధి జూన్ 28 (ప్రజా జ్యోతి)**

ప్రియతమ ప్రధానమంత్రి గౌ"శ్రీ నరేంద్రమోదీ గారి 12 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నారాయణపేట మున్సిపాలిటీలోని 7వ వార్డు భీమండి కాలనిలో (స్వచ్ఛభారత్) నిర్వహించి శివాలయం శుభ్రపరచడం, అక్కడి ప్రైమరి స్కూల్లో అమ్మ పేరుమీద ఒకమొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కేంద్రప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులను కలిసిన సందర్భంలో లబ్ధిదారులు మాట్లాడుతూ మోడీగారి పథకాల వల్ల తమకు ఎంతోలబ్ది చేకూరింది అని చెబుతూ మోడీ గారికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మోడీ గారి పాలనలో దేశం ఏ రకమైన అభివృద్ధి సాధించిందో అక్కడి ప్రజలకు తెలుపుతూ ప్రతిఒక్కరు కూడా తల్లిపేరుతో ఒక మొక్కను నాటాలని కోరడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బీజేపీ పార్టీ ఓ బి సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ రఘురామయ్య గౌడ్, 17వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కల్పన రఘురామయ్య గౌడ్, బీజేవైఎం మాజీ పట్టణ అధ్యక్షుడు ప్రకాష్,వార్డు మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి.



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్ .జూన్ 28.**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా తల్లిదండ్రులు బాధ్యతగా ముందుకు రావాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎంలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## పెరిక సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు పంపిణీ

నాగర్ కర్నూల్ జూన్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )

అచ్చంపేట పట్టణంలోని పెరిక సంఘం భవనంలో ఆదివారం 10వ తరగతి, ఇంటర్ లో ప్రతిభ చాటిన పెరిక విద్యార్థిని, విద్యార్థులకు, అచ్చంపేటలోని పెరిక భవనంలో విద్యార్థి విద్యార్థినులకు ఆదివారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుల పెద్దలు పోకల మనోహర్ విద్యార్థినీ, విద్యార్థులకు, షీల్డ్ బహుకరించి నగదు ప్రధానం చేసి శాలువాతో కప్పి సత్కరించారు. అనంతరం ఈ మధ్యనే జరిగిన అచ్చంపేట పబ్లిక్ క్లబ్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలిచిన అంగిరేకుల బిక్షపతి, కోశాధికారిగా ఎన్నికైన పోకల ప్రవీణ్ ను కుల పెద్దలు పోకల మనోహర్ మరియు కుల సంఘం సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోకల మనోహర్ మాట్లాడుతూ విద్యార్థి, విద్యార్థినిలు చదువుపై ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు.. ఈ కార్యక్రమంలో పెరిక కుల పెద్దలు పోకల మనోహర్, పోకల శ్రీధర్, పోస్ట్ ఆఫీస్ శ్రీనివాసులు, పెరిక సంఘం ప్రతినిధులు పెరిక పాల్గొన్నారు



# పీవీ నరసింహారావు సేవలు చిరస్మరణీయం

- కాంగ్రెస్ ప్రజాసేవలో ముందుకు సాగుతుంది
- డీసీసీ అధ్యక్షుడు ఎ. సంజీవ్ ముదిరాజ్




మహబూబ్‌నగర్, జూన్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పి.వి. నరసింహారావు 105వ జయంతి వేడుకలను మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎ. సంజీవ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆదివాసీ చైర్మన్ శంకర్ నాయక్ నేతృత్వంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఆశీర్వాద బస్ యాత్ర డీసీసీ కార్యాలయానికి చేరుకుంది. విచ్చేసిన ఎస్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నాయకులందరూ కలిసి మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, గిరిజనుల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని అన్నారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ నాయకత్వంలో ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేసి గిరిజనులకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో విశేష అవకాశాలు కల్పించారని పేర్కొన్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు సేవలను స్మరించుకుంటూ, దేశ ఆర్థిక సంస్కరణలకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజాసేవలో ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, డీసీసీ కమిటీ సభ్యుడు సత్తూర్ చంద్రకుమార్, డీసీసీ ఉపాధ్యక్షులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, కలీమ్ ఉషారాణి, గోపాల్ యాదవ్, రాష్ట్ర ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు గొనెల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బూరెమోని చందు యాదవ్, మల్లేష్ యాదవ్, వినయ్ కుమార్, హరినాథ్, ఎస్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్ఎస్ పి కి పూర్తి భద్రత కల్పించాలి

### డాక్టర్.ప్రేమ్ కుమార్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 28:** మాజీ అడిషనల్ డీజీపీ, బిఎస్పీ ప్రస్తుత బిఆర్ఎస్ ముఖ్య నాయకుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కి భద్రత కుదింపు చర్యలు మానుకోవాలని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక తెలంగాణలో ఎంతో మంది పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన అందరి కావలసిన వాడైన డాక్టర్ ప్రవీణ్ కుమార్ పట్ల ప్రస్తుత ప్రభుత్వం ప్రవర్తిస్తున్న తీరు ఎంత మాత్రం సమంజసం కాదని ప్రవీణ్ కుమార్ దేశ సేవా లో ఎన్నో సంవత్సరాలుగా పని చేసి మచ్చలేని వ్యక్తిత్వం తనది అని ఆయన ఏ పార్టీ లో ఉన్న పార్టీలకు అతీతంగా ఆయన ను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని.అంతే కాక ఉభయ రాష్ట్రాల ప్రభుత్వాలు ఆయనను కాపుడుకోవాలని ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆయన కు ఉన్న సెక్యూరిటీ తగ్గింపు ఆయన ను రాజకీయం గా అణగదొక్కాలనే కుట్ర లో భాగంగా ఉందని. అంతే కాక ఆయన ప్రాణాన్ని హాని కలిగించే చర్య గా ఉందని తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డాక్టర్ ఆర్ ఎస్ పి.ప్రవీణ్ కుమార్ కి భద్రత కల్పించాలని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ ఒక ప్రకటన లో అన్నారు.

## ప్రతి గడపకు ఎన్యోరేషన్ ఫామ్ అందజేయాలి

- ఫామ్ లో తప్పులు దొరలకుండా దాట నమోదు చేయాలి
- చందాపూర్ గ్రామ సర్పంచ్ తిప్పర్తి పవన్ రెడ్డి

**నాగర్ కర్నూల్ జూన్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

భారత దేశం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి నిర్వహిస్తున్న సర్ ఓటర్ల జాబితా సవరణలు ఎ న్యరేషన్ ఫామ్ లో తప్పులు దొర్లకొండ నమోదు చేయాలని గ్రామస్తులకు ఓటర్లకు సర్పంచ్తిప్పర్తి పవన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చందాపూర్ గ్రామపంచాయతీలో భాగంగా ఇండియా ఓటర్ లిస్ట్ అప్డేట్, ఓటు హక్కు దుర్వినియోగం కాకుండా అర్హులైన ప్రతి ఒక్క పౌరుడికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంగా మొదలైన ప్రక్రియ ా×= కాబట్టి ఈ యొక్క కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనగలరు తమ యొక్క ఓటర్ జాబితా సరి చేసుకొనగలరు.అందరూ బిఎల్ఓ దగ్గర ఓటు ఫమ్స్ తీసుకోగలరని తెలిపారు. అదేవిధంగా ఎన్యోరేషన్ ఫామ్ లో పూర్తి డిటేల్స్ తో ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోకుండా మీ ఓటు హక్కు కోల్పోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పవన్ రెడ్డి సెక్రటరీ బాలస్వామి, తిరుపతి యాదవ్ మహేష్ యాదవ్ బిజ్జుల భాస్కర్,దీూా సురేష్ పాల్గొన్నారు.



## డీఎస్ఓ బదిలీతో సరిపోదు.. కఠిన చర్యలు తీసుకోవాలి

- ధాన్యం మాయం వ్యవహారంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్



**వనపర్తి, జూన్ 28 (ప్రజాజ్యోతి):** వనపర్తి జిల్లాలో ధాన్యం మాయం వ్యవహారానికి బాధ్యుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న జిల్లా పౌర సరఫరాల అధికారి (డీఎస్ఓ) కాశీ విశ్వనాథ్‌పై బదిలీతో సరిపెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు, కేటాయింపుల్లో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. డీఎస్ఓను కమిషనరేట్‌కు అటాచ్ చేయడం కంటే తుడుపు చర్య మాత్రమేనని, కోట్ల రూపాయల అవినీతిపై సమగ్ర విచారణ జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అవినీతిపై బీసీ పొలిటికల్ జేఏసీ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని, జిల్లాలో ఏ అధికారి లేదా ప్రజాప్రతినిధి అవినీతికి పాల్పడినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. డీఎస్ఓ బదిలీతో తమపై మరింత బాధ్యత పెరిగిందని, తమ పోరాటానికి మద్దతుగా నిలిచిన జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## నీటి సంపులో పడి బాలుడు మృతి..

- కుటుంబానికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రగాఢ సానుభూతి



**మహబూబ్‌నగర్, జూన్ 28 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :** మహబూబ్‌నగర్ జిల్లా రూరల్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు విశ్లావత్ పాండు కుమారుడు, రెండేళ్ల విస్లావత్ ధనుష్ నాయక్ నీటి సంపులో పడి దురదృష్టవశాత్తు మృతి చెందడం పట్ల మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం ధనుష్ నాయక్ పార్థివ దేహాన్ని సందర్శించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాలుడి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ కుటుంబ సభ్యులకు దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ, ధనుష్ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రార్థించారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## మైనార్టీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**మహబూబ్‌నగర్, జూన్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో):** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల (బాలుర) పాఠశాల--2ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగది, హాస్టల్ ప్రాంగణాన్ని పరిశీలించి ఆహార తయారీ నాణ్యత, పరిశుభ్రత, నిర్వహణ తీరును సమీక్షించారు.

అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడిన అదనపు కలెక్టర్, వసతి, ఆహారం, పారిశుద్ధ్యం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం.ఏ. ఖయ్యూమ్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# అన్నం పెట్టిన వారిని వదిలి... దెబ్బ కొట్టిన వారిని తెచ్చుకున్నాం..!

## – కాంగ్రెస్ హామీలతో మోసపోయామని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి వద్ద గోడు వెల్లబోసుకున్న మహిళలు



మహబూబ్‌నగర్, జూన్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని గోప్లాపూర్ గ్రామ మహిళలు ఎన్నికల హామీల పేరుతో కాంగ్రెస్ పార్టీ తమను మోసం చేసిందని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు తులం బంగారం, నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, పెన్షన్ల పెంపు వంటి పలు హామీలు ఇచ్చి ఓట్లు పొందిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడం లేదని మహిళలు ఆరోపించారు. ఆశపడి ఓటు వేసినా ఇప్పుడు తమ సమస్యలను పట్టించుకోవడం లేదని వాపోయారు. "అన్నం పెట్టే వాళ్లను వదులుకొని... దెబ్బ కొట్టే వాళ్లను తెచ్చుకున్నాం. కేసీఆర్‌ను పోగొట్టుకొని ఇప్పుడు గోస పడుతున్నాం" అంటూ మహిళలు తమ అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిపారు. కేసీఆర్ హయాంలో తాగునీటి సమస్యను పరిష్కరించడంతో పాటు ప్రజలను కంటికి రెప్పలా చూసుకున్నారని వారు పేర్కొన్నట్లు సమాచారం. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. హామీల పేరుతో ప్రజలను మోసం చేసిన వారికి ఎన్నికల్లో ఓటుతోనే తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. భవిష్యత్తులో దొంగ హామీలను నమ్మకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు





## -ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : జూన్ 28 (ప్రజా జ్యోతి)**

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ,వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఆదివారం ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించిలబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఈ పథకం ద్వారా నాణ్యమైన గృహాలను మంజూరు చేసి లబ్ధిదారుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ గారు,వైస్ చైర్మన్ బాదం రమేష్,కాంగ్రెస్ పార్టీ పట్టణఅధ్యక్షుడు జక్క రాజు,కౌన్సిలర్లుమహ్మద్ నిజాముద్దీన్,ఆసిఫా బేగం, ఎం.శ్రీనివాసులు,రాజేశ్వరి,పి.చంద్రకళ, ఆవంచ మాధవి,పడిగె శంకర్,కూచుకుళ్ల సింధు ,ప్రజాప్రతినిధులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన కవితా రెడ్డి

## – లబ్ధిదారుల ఆనందంలో భాగస్వామ్యమైన కాంగ్రెస్ నాయకులు

అడ్డాకుల, జూన్ 28 (ప్రజా జ్యోతి ): అడ్డాకుల మండల పరిధిలోని తిమ్మాయిపల్లి తండాలో ఆదివారం నిర్వహించిన ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సతీమణి కవితా రెడ్డి పాల్గొన్నారు.జరుపుల అంజమ్మ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న కవితా రెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సొంతింటి కలను సాకారం చేసిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డికి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కవితా రెడ్డిని నూతన వస్త్రాలతో సత్కరించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట శ్రీహరి, సీనియర్ నాయకుడు గంగుల విజయమోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# రెండు పల్స్ పోలియో చుక్కలు.. జీవితానికి భరోసానిస్తాయి


## చందాపూర్ సర్పంచ్ తిప్పర్తి పవన్ రెడ్డి



**నాగర్ కర్నూల్ జూన్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

రెండు చుక్కల పల్స్ పోలియో వేయడం ద్వారా చిన్నారుల జీవితాన్ని భరోసాగా నిలుస్తాయని చందాపూర్ సర్పంచ్ తిప్పర్తి పవన్ రెడ్డి స్పష్టం చేశారు ఆదివారం చందాపూర్ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామ హాస్పిటల్లో పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి సర్పంచ్ తిప్పర్తి పవన్ రెడ్డి, డిప్యూటీ సర్పంచ్ గణేష్, నరసింహారెడ్డి, వెంకటయ్య, రామ్ రెడ్డి, నిరంజన్, మరియు ఏఎన్ఎం హాస్టల్స్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# అక్షతిక్ గౌడ్ పుట్టుపంచ వేడుకలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్



**మహబూబ్‌నగర్, జూన్ 28 (ప్రజా జ్యోతి బ్యూరో):** మహబూబ్‌నగర్ నగరంలోని అన్నపూర్ణ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన చిరంజీవి అక్షతిక్ గౌడ్ పుట్టుపంచ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. గోడ సతీష్ గౌడ్ కుమారుడు అక్షతిక్ గౌడ్‌ను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, చిన్నారి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, విద్యా విజయాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. జీవితంలో ప్రతి అడుగు విజయవంతంగా సాగాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తూ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార్ గౌడ్, ఆర్టీసీ ఉమ్మడి జిల్లా విశ్రాంత ఉద్యోగి శ్రీనివాస్‌తో పాటు పలువురు పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

## సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి

**కల్వకుర్తి జూన్ 28 (ప్రజా జ్యోతి)**

అప్పుడే పుట్టిన శిశువు నుండి 5 సంవత్సరాల లోపు వయసు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి పేర్కొన్నారు మార్చాల గ్రామంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పల్స్ పోలియో చుక్కలు చిన్నారులకు జీవితాంతం రక్షణ కవచంలా నిలుస్తాయని, చిన్నారుల ఆరోగ్యవంతమైన జీవితానికి, బంగారు భవిష్యత్తుకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిజాముద్దీన్, వార్డు సభ్యులు కిషోర్, యాదయ్య, అనురాధ జంగయ్య, స్వాతి బాల్ రాజు, రాజశేఖర్, జంగమయ్య, ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

